నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి..
www.suryaa.com

EVENING EDITION

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

4PM
www.suryaa.com
మంగళవారం
10 సెప్టెంబర్ 2024
పేజీలు: 02




## నల్లమల గడ్డ.. పులులకు అడ్డా

నల్లమల అడవిలోని ఆమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులో 34 పులులు ఉన్నట్లు అటవీ అధికారులు తెలిపారు. ఇందులో 11 మగ, 15 ఆడ, 8 పులి పిల్లలు ఉన్నట్లు చెప్పారు. వీటి సంఖ్య గతంలో కంటే 60 శాతం పెరిగినట్లు వెల్లడించారు. 1,806 ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసి పులుల సంఖ్య లెక్కించినట్లు తెలిపారు. అలాగే పులుల ఆహారానికి అవసరమైన సాంబార్, స్పాటెడ్ డీర్, నీల్గాయి, అడవి పందులు సమృద్ధిగా ఉన్నట్లు పేర్కొన్నారు.

## తొలి భారతీయ చిత్రంగా దేవర

### నార్త్ అమెరికా అడ్వాన్స్ సేల్స్‌లో $1.05మిలియన్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ తెరకెక్కించిన 'దేవర' సినిమా రికార్డులు సృష్టిస్తోంది. రిలీజ్‌కు 17 రోజుల ముందే నార్త్ అమెరికా అడ్వాన్స్ సేల్స్‌లో $1.05మిలియన్ దాటేసింది. దీంతో ట్రైలర్ కూడా రిలీజ్ అవకుండా అడ్వాన్స్ సేల్స్‌లో $1మిలియన్ మార్కును దాటిన తొలి భారతీయ చిత్రంగా 'దేవర' నిలిచింది. కాగా ఈరోజు సాయంత్రం 5.04 గంటలకు ట్రైలర్ రిలీజ్ కానుంది. ట్రైలర్ ఈవెంట్‌లో మూవీ నటీనటులందరూ పాల్గొనే అవకాశం ఉంది.




## విషమంగానే సీతారాం ఏచూరి ఆరోగ్యం

కమ్యూనిస్టు నేత సీతారాం ఏచూరి ఆరోగ్యం విషమంగా ఉన్నట్లు ఇవాళ సీపీఎం పార్టీ ప్రకటించింది. ఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యశాలలో 72 ఏళ్ల ఏచూరికి చికిత్స జరుగుతున్నది. సీతారం ఏచూరికి తీవ్రమైన శ్వాసకోస ఇన్‌ఫెక్షన్ జరిగిందని, ప్రస్తుతం ఐసీయూలో ఆయనకు చికిత్స జరుగుతున్నట్లు సీపీఎం పార్టీ ప్రకటించింది. తన ఎక్స్ అకౌంట్‌లో సీపీఎం పార్టీ ఓ పోస్టు పెట్టింది. ఓ డాక్టర్ల బృందం ఏచూరిని ప్రత్యేకంగా మానిటర్ చేస్తున్నదని, అయితే ప్రస్తుతం ఆయన ఆరోగ్యం క్రిటికల్‌గా ఉన్నట్లు పార్టీ వెల్లడించింది. ఆగస్టు 19వ తేదీన ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో చేర్పించారు. న్యుమోనియా లాంటి ఛాతి ఇన్‌ఫెక్షన్‌తో ఏచూరి బాధపడుతున్నారు.





## విశాఖకు మరో వందేభారత్?

విశాఖకు మరో వందే భారత్ రైలును నడిపేందుకు ఈస్ట్ కోస్ట్ రైల్వే సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఒడిశాలోని దుర్గ్-విశాఖపట్నం మధ్య నడిపేందుకు నిర్ణయించినట్లు సమాచారం. ఉదయం 6 గంటలకు దుర్గ్‌లో బయలుదేరి మధ్యాహ్నం 1.55 గంటలకు వైజాగ్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 2.50 గంటలకు బయలుదేరి రాత్రి 10.50 గంటలకు దుర్గ్‌కు వెళ్తుందని తెలుస్తోంది.



## ప్రపంచంలోని 20 %చెత్త భారత్‌లోనే

ప్రపంచంలోని ప్లాస్టిక్ చెత్తలో 20 శాతం భారత్‌దేనని ఓ సర్వే తెలిపింది. ఏటా 9.3 మిలియన్ల టన్నుల చెత్తను ఉత్పత్తి చేస్తోందని పేర్కొంది. భారత్ తర్వాత నైజీరియా (3.5 మిలియన్ల టన్నులు), ఇండోనేషియా(3.4 మిలియన్ల టన్నులు), చైనా(2.8 మిలియన్ల టన్నులు), పాకిస్థాన్(2.6 మిలియన్ల టన్నులు), బంగ్లాదేశ్(1.7 మిలియన్ల టన్నులు), రష్యా(1.7 మిలియన్ల టన్నులు), బ్రెజిల్(1.4 మిలియన్ల టన్నులు), థాయిలాండ్(1 మిలియన్ల టన్నులు) కాంగో (1 మిలియన్ల టన్నులు) ఉన్నాయి. ఈ దేశాల్లో ప్లాస్టిక్‌ను రీసైక్లింగ్ చేసే వ్యవస్థలు లేకపోవడంతో చెత్త పెరుగుతోంది.



## త్వరలో విజయవాడహైదరాబాద్ హైవే ఎత్తు పెంపు?

మున్నేరు వరద వచ్చినప్పుడల్లా ఎన్టీఆర్ జిల్లా ఐతవరం వద్ద జాతీయ రహదారిపైకి వరద నీరు చేరుతోంది. దీని వల్ల విజయవాడ, హైదరాబాద్ రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఐతవరం వద్ద హైవే ఎత్తు పెంచాలని NHAI యోచిస్తోంది. త్వరలో ఈ రోడ్డును ఆరు వరుసలుగా విస్తరించనుండగా, సమస్యాత్మక ప్రాంతంలో 400-500m మేర 5-6 అడుగుల వరకు హైవే ఎత్తు పెంచాలని అధికారులు భావిస్తున్నారు.

# మోదీ అంటే ద్వేషం లేదు

## రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు



అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వాషింగ్టన్‌లోని జార్జ్‌టౌన్ యూనివర్సిటీ చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రధాని మోదీపై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయనంటే తనకు ఎలాంటి ద్వేషం లేదన్నారు. "చెబితే మీరు ఆశ్చర్యపోతారు. మోదీ అంటే నాకు ఎలాంటి ద్వేషం లేదు. చాలాసార్లు ఆయన చేసే పనులను, తీసుకునే నిర్ణయాలను నేను అర్థం చేసుకోగలను. అయితే, ఆయన అభిప్రాయాలు వేరు.. వాటితో నేను ఏకీభవించలేను. అంతేగానీ.. నేను ఆయనను ద్వేషించట్లేదు. శత్రువుగా చూడట్లేదు. ఆయన చేసే పనులను అర్థం చేసుకున్నప్పటికీ.. అవి మంచి ఫలితాలు ఇస్తాయని నేను అనుకోవట్లేదు. మా ఇద్దరివీ విభిన్న దృక్పథాలు" అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈసందర్భంగా సార్వత్రిక ఎన్నికల ప్రక్రియపై కాంగ్రెస్ ఎంపీ విమర్శలు చేశారు. "ఆ ఎన్నికలు పారదర్శకంగా జరిగాయని నేను భావించట్లేదు. భాజపాకు 240 సీట్లు కూడా వచ్చేవి కావు. కానీ వారికి ఆర్థికంగా అండ ఉంది. ఎన్నికల సంఘం కూడా వారికి అనుకూలంగా పని చేసింది. మా బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేసి ప్రచారంపై దెబ్బకొట్టేందుకు ప్రయత్నించారు" అని రాహుల్ విమర్శించారు. కాగా.. అమెరికా నుంచి రాహుల్ చేస్తున్న విమర్శలపై భాజపా నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. విదేశీ గడ్డపై దేశం పరువు తీసేందుకే ఆయన ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, వాషింగ్టన్ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ ఎంపీ పలువురు చట్టసభ్యులు, సీనియర్ అధికారులతో సమావేశం కానున్నారు.



## ఏఐ ఫీచర్లతో యాపిల్ ఐఫోన్ 16 ఫోన్లు

ఐఫోన్ 16, ఐఫోన్ 16 ప్లస్ కొత్త డిజైన్, యాక్షన్ బటన్, కెమెరా కంట్రోల్ బటన్ తో లాంచ్ అయ్యాయి. ఇంతకుముందు లీకైనట్లుగా, ఈ స్మార్ట్‌ఫోన్స్ వర్టికల్ కెమెరా మాడ్యూల్‌ని కలిగి ఉన్నాయి. ఇవి సరికొత్త రూపాన్ని ఇస్తాయి. స్టాండర్డ్ ఐఫోన్ 16 మోడళ్లు సెకండ్ జనరేషన్ 3ఎన్ఎమ్ చిప్‌తో తయారు చేసిన ఏ18 చిప్‌సెట్‌తో పనిచేస్తాయి. రాబోయే యాపిల్ ఇంటెలిజెన్స్ ఫీచర్లకు మద్దతు ఇవ్వడానికి ఈ చిప్‌సెట్ 16-కోర్ న్యూరల్ ఇంజిన్‌ని అందిస్తుంది. ఫోటోగ్రఫీ కోసం, ఐఫోన్ 16, ఐఫోన్ 16 ప్లస్ 48 మెగాపిక్సెల్ మెయిన్ కెమెరా, 12 మెగాపిక్సెల్ అల్ట్రా -వైడ్ కెమెరాను కలిగి ఉన్నాయి. కొత్త కెమెరా ప్లేస్మెంట్ యాపిల్ విజన్ ప్రో హెడ్‌సెట్‌లో ప్లేబ్యాక్ కోసం స్పేషియల్ ఫోటోలు, వీడియోలను క్యాప్చర్ చేసే సామర్థ్యాన్ని ఈ స్మార్ట్‌ఫోన్స్‌కి ఇస్తుంది.




## దిశా హాట్ లుక్

సోకుల వల వేయడంలో బాలీవుడ్ బ్యూటీ దిశా పటాని రూటే సపరేటు. ఈ క్రమంలోనే తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోస్ వైరల్ అవుతున్నాయి. అందాలు ఆరబోయడంలో కూడా వినూత్నత వెతుకుంటున్నారు నేటితరం హీరోయిన్లు. ఇదే బాటలో ఉన్న యంగ్ అండ్ హాట్ లేడీ దిశా పటాని.. టాప్ టు బాటమ్ చూపిస్తూ కుర్రకారులో సెగలు పుట్టించింది. దీంతో ఈ అమ్మడు షేర్ చేసిన ఫొటోస్ వైరల్ అవుతున్నాయి.సోకుల వల వేయడంలో బాలీవుడ్ బ్యూటీ దిశా పటాని రూటే సపరేటు. సామజిక మాధ్యమాల్లో చురుగ్గా వ్యవహరించడం, ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ ఫోటోషూట్స్ షేర్ చేస్తుండటం ఎప్పటినుంచో హ్యాబీగా పెట్టుకుంది దిశా పటానీ.యువతకు అందాల గాలం వేస్తూ ఫాలోయింగ్ పెంచుకుంటోంది. తరచూ బికినీల్లో కనిపిస్తూ అభిమానుల మతి పోగొడుతోంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ అమ్మడు తన ఇన్స్ స్టా వేదికగా షేర్ చేసిన కొన్ని ఫొటోస్ నెట్టింట హీటు పెంచాయి.

సూర్య నేటి దినపత్రిక EVENING EDITION 4 PM
www.suryaa.com

### ఆపరేషన్ భేడియా సక్సెస్..

# బోనులో చిక్కిన ఐదో తోడేలు



ఉత్తరప్రదేశ్‌లోని బహరాయిచ్ జిల్లాలో ప్రజలకు తోడేళ్లు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. మానవ రక్తం రుచి మరిగి ప్రాణాంతకంగా మారిన ఆరు తోడేళ్లు గ్రామాల్లోకి చొరబడి ప్రజలపై దాడి చేస్తున్నాయి. వీటి దాడుల్లో ఇప్పటికే పది మందిదాకా ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన యూపీ సర్కార్ ఆపరేషన్ భేడియా చేపట్టింది. ఈ ప్రత్యేక ఆపరేషన్ ద్వారా ఇప్పటివరకూ నాలుగు తోడేళ్లను పట్టుకుంది. తాజాగా మరో తోడేలును అటవీ శాఖ అధికారులు బంధించారు. బహరాయిచ్‌లోని హరబక్ష్ పూర్వ గ్రామంలో గల ఘఘర నది సమీపంలో ఐదో తోడేలు అధికారులు ఏర్పాటు చేసిన బోనుకు మంగళవారం చిక్కింది. దీంతో మొత్తం ఐదు తోడేళ్లను అధికారులు బంధించినట్లైంది. ఈ గుంపులోని ఇంకో తోడేలును బంధించాల్సి ఉందని అధికారులు ఈ సందర్భంగా ప్రకటించారు.సుమారు 50 రోజుల నుంచి బహరాయిచ్ సహా మరికొన్ని జిల్లాలో తోడేళ్లు ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఈ తోడేళ్ల దాడిలో ఇప్పటి వరకూ 10 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో తొమ్మిది మంది చిన్నారులే ఉండటం కలచి వేస్తోంది. వీటి దాడిలో సుమారు 35 మంది గాయపడ్డారు. తోడేళ్లను పట్టుకోవడానికి అటవీ శాఖాధికారులు చిన్న పిల్లల మూత్రంతో తడిసిన రంగు రంగుల టెడ్డీ బేర్లను అవి విశ్రాంతి తీసుకునే నదీ పరీవాహక ప్రాంతాల్లో పెడుతున్నారు. తోడేళ్లు రాత్రి వేళ జనంపై దాడి చేసి, ఉదయానికల్లా తిరిగి తమ విశ్రాంతి ప్రదేశాలకు వెళ్లిపోతున్నాయని డివిజినల్ ఫారెస్ట్ ఆఫీసర్ అజిత్ ప్రతాప్ సింగ్ చెప్పారు. ఈ తోడేళ్ల గుంపు దాడుల కారణంగా సుమారు రెండు నెలలుగా బహరాయిచ్‌లోని 35 గ్రామాల్లో అధికారులు హై అలర్ట్ ప్రకటించిన విషయం తెలిసిందే. అటవీ విభాగం అధికారులు కొన్ని బృందాలుగా విడిపోయి రాత్రిపూట ఆయా ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేస్తున్నారు. తోడేళ్ల దాడుల్ని 'వైల్డ్‌లైఫ్ డిజాస్టర్'గా యూపీ సర్కార్ ప్రకటించింది.అంతకుముందు ఈ కిల్లర్ తోడేళ్లను పట్టుకోవడం సవాల్‌గా మారుతుండటంతో పరిస్థితి తీవ్రత దృష్ట్యా అటవీ శాఖ అధికారులకు సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. తోడేళ్లను పట్టుకోవడం సాధ్యం కాని తరుణంలో అవి కనిపిస్తే కాల్చివేయాలని ఆదేశించారు. అయితే, అది చివరి అవకాశంగా మాత్రమే పరిగణించాలని స్పష్టం చేశారు. సీఎం ఆదేశాల మేరకు తోడేళ్లను కాల్చేందుకు తొమ్మిది మంది షూటర్ల బృందం బహరాయిచ్ అడవుల్లో మోహరించింది.



### మందుబాబులా మజాకా.. పోలీసుల ముందే

# మద్యం బాటిళ్లతో ఉడాయింపు

గుంటూరు జిల్లాలో ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. అక్రమ మద్యం బాటిళ్లను పోలీసులు ధ్వంసం చేస్తుండగా అక్కడికి వచ్చిన కొందరు మందుబాబులు వాటిని పట్టుకుని అక్కడి నుంచి పారిపోయారు. ఊహించని సంఘటనతో షాకైన పోలీసులు మందుబాబులను పట్టుకునేందుకు ప్రయత్నించారు. దీంతో అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది. కొంతకాలంగా అక్రమంగా రవాణా చేస్తున్న మద్యం బాటిళ్లను గుంటూరు పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టుకున్నారు. సార్వత్రిక ఎన్నికల సమయం నుంచి సీజ్ చేసిన మద్యం బాటిళ్లను నిల్వ ఉంచుతూ వస్తున్నారు. అయితే మద్యం బాటిళ్లు పెరిగిపోతుండటంతో వాటిని స్టోర్ చేయడం కూడా కష్టమవుతుంది. ఈ నేపథ్యంలోనే ఉన్నతాధికారుల ఆదేశాలతో రూ.50లక్షల విలువ చేసే సుమారు 24వేల మద్యం బాటిళ్లను సోమవారం ధ్వంసం చేశారు. జిల్లా ఎస్పీ సతీశ్ కుమార్ ఆధ్వర్యంలో ఏటుకూరు రోడ్డులోని నల్లచెరువులోని డంపింగ్ యార్డులో మద్యం సీసాలను ధ్వంసం చేశారు. అయితే మద్యం సీసాలను తొక్కించేందుకు ప్రొక్లెయినర్ రావడం ఆలస్యమైంది. దీంతో పొక్లెయినర్ వచ్చి మద్యం సీసాలను తొక్కించడం ప్రారంభించిన కొద్దిసేపటికే అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. మద్యం సీసాలను తొక్కిస్తున్నారనే విషయం తెలియడంతో అక్కడకు స్థానికులు పెద్ద ఎత్తున వచ్చారు. అధికారులు వెళ్లిపోవడంతో కొందరు మందుబాబులు అమాంతం అక్కడి నుంచి మద్యం బాటిళ్లను పట్టుకుని పారిపోయారు. పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించినా.. వారి ముందే సీసాలు ఎత్తుకెళ్లారు. వీరిలో కొంతమందిని పోలీసులు పట్టుకుని నిలదీయగా.. వృథాగా నేలపాలు చేస్తుంటే.. చూస్తూ ఊరుకోలేకపోయాం సర్.. క్షమించండి అంటూ చెప్పుకొచ్చారు. కాగా, పారిపోయిన వారిని గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



### నేటి నుంచి

# వైద్యుల సమ్మె

వైద్యుల సర్వీసు కోటాను 30% నుంచి 15శాతానికి తగ్గిస్తూ ప్రభుత్వం జారీ చేసిన GO 85కి వ్యతిరేకంగా PHCల్లోని వైద్యులు నేటి నుంచి సమ్మెకు దిగుతున్నారు. తొలిరోజు నల్లబ్యాడ్జీలు ధరిస్తామని, 11, 12న వైద్యసేవలకు అంతరాయం లేకుండా నిరసన కొనసాగిస్తామని ఆ సంఘం ప్రతినిధులు తెలిపారు. 13 నాటికి అత్యవసర మినహా అన్ని సేవలు నిలిపివేస్తామన్నారు. 15న చలో విజయవాడ, 16 నుంచి నిరవధిక నిరాహార దీక్షలు చేస్తామన్నారు.

# విరాట్ బెస్ట్ బ్యాటర్.. స్టెయిన్ బెస్ట్ బౌలర్: కేఎల్ రాహుల్

తన దృష్టిలో విరాట్ కోహ్లీ బెస్ట్ బ్యాటర్ అని క్రికెటర్ కేఎల్ రాహుల్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. బౌలర్లలో డేల్ స్టెయిన్‌ను ఆడటం చాలా కష్టమని పేర్కొన్నారు. విరాట్, రోహిత్, సూర్య, బాబర్ ఆజం, ట్రావిస్ హెడ్ ప్రస్తుతం ఉత్తమ బ్యాటర్లని ఆయన అన్నారు. బౌలర్లలో స్టెయిన్, ఆండర్సన్, బుమ్రా, రషీద్, నసీమ్ షాలను అత్యుత్తమంగా భావిస్తానని పేర్కొన్నారు.

### హర్యానా ఎన్నికలకు రెండో జాబితా విడుదల..

# 90 స్థానాల్లో పోటీకి సిద్ధమన్న ఆప్



హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుపై ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీల మధ్య స్పష్టత రాలేదు. సీట్ షేరింగ్‌పై స్పష్టత రాకపోవడంతో ఆప్ ఒంటరిగానే బరిలోకి దిగేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటిస్తోంది. సోమవారం 20 మంది అభ్యర్థులతో తొలి జాబితా ప్రకటించిన ఢిల్లీ పార్టీ.. ఇవాళ మరో జాబితాను కూడా విడుదల చేసింది. రెండో జాబితాలో తొమ్మిది మంది అభ్యర్థులను ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది.కాగా, ఆమ్ ఆద్మీ పార్టీ వచ్చే నెలలో జరగబోయే హర్యానా ఎన్నికల్లో పొత్తు కోసం కాంగ్రెస్‌తో చర్చలు జరుపుతున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలోని 90 అసెంబ్లీ స్థానాల్లో కనీసం 10 స్థానాల్లో పోటీ చేయాలని ఢిల్లీ పార్టీ భావిస్తోంది. అయితే కాంగ్రెస్ ఏడింటిని మాత్రమే వదులుకోవడానికి సిద్ధంగా ఉంది. దీంతో ఇప్పటివరకూ పొత్తు చర్చలు ఓ కొలిక్కి రాలేదు.ఈ నేపథ్యంలోనే ఎన్నికల్లో పోటీపై ఆప్ హర్యానా చీఫ్ సుశీల్ గుప్తా ఆసక్తికరంగా స్పందించారు. మొత్తం 90 స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆప్ మధ్య ప్రత్యక్ష పోటీ ఉంటుందని తాను భావిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని గద్దె దించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.




# త్రిష న్యూ లుక్


తమిళ చిత్ర పరిశ్రమలో సహాయ నటిగా అడుగుపెట్టి, ఆ తర్వాత అనేక గుర్తింపు పొందిన పాత్రల్లో నటించి నేడు కోలీవుడ్‌లో క్వీన్ హోదాను అనుభవిస్తున్న నటి త్రిష. తమిళ చిత్ర పరిశ్రమలో ఉలగ నాయగన్ కమల్ హాసన్, సూపర్ స్టార్ రజనీకాంత్, దళపతి విజయ్, తలా అజిత్, సూర్య, ఆర్య, ధనుష్, సింబు ఇలా అందరు స్టార్ హీరోల సరసన నటించిన అతి కొద్ది మంది నటీమణుల్లో త్రిష ఒకరు. 2004లో దళపతి విజయ్ సరసన ఆమె మొదటిసారిగా "గిల్లి" చిత్రంలో నటించింది. ఇదిలా ఉంటే, కోట్ చిత్రంలోని "మట్ట" పాటకు నటి త్రిషకు ఎంత పారితోషికం లభించిందనే దానిపై కొన్ని వార్తలు వస్తున్నాయి. ఇది అధికారిక సమాచారం కాకపోయినా, అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, ఈ పాటలో డ్యాన్స్ చేయడానికి నటి త్రిష దాదాపు రూ.1.2 కోట్లు పారితోషికంగా తీసుకున్నట్లు చెబుతున్నారు. అయితే నటి సమంత కొన్నేళ్ల క్రితం విడుదలైన "పుష్ప" చిత్రంలోని "ఊ అంటావా మామా" పాటలో డ్యాన్స్ చేయడానికి దాదాపు రూ.3 కోట్లు పారితోషికంగా తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. కాబట్టి దానితో పోలిస్తే నటి త్రిష తక్కువ మొత్తంలో పారితోషికం తీసుకున్నట్లు చెబుతున్నారు.

### నిరాశ్రయ జోన్‌పై

# ఇజ్రాయెల్ దాడి.. 40 మంది మృతి



హమాస్‌ను తుదముట్టించడమే లక్ష్యంగా పాలస్తీనాపై ఇజ్రాయెల్ బాంబులతో విరుచుకుపడుతున్నది. దక్షిణ గాజా స్ట్రిప్‌పై జరిపిన వైమానిక దాడుల్లో 40 మంది మృతి చెందగా, మరో 60 మందికి పైగా పాలస్తీనీయులు గాయపడ్డారు. గాజా పట్టీలోని ఖాన్ యునిస్, అల్-మవాసిలో ఏర్పాటు చేసిన నిరాశ్రయ జోన్‌పై ఇజ్రాయెల్ సైన్యం దాడికి పాల్పడింది. ఈ ఘటనలో బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని గాజా సివిల్ డిఫెన్స్ ఏజెన్సీ వెల్లడించింది. గతంలో దీనిని సురక్షితమైన జోన్ అని, ఎలాంటి దాడులు జరగబోవని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. అయినప్పటికీ దాడికి పాల్పడడం గమనార్హం. అయితే, హమాస్ కమాండ్ సెంటర్‌ను లక్ష్యంగా చేసుకుని మాత్రమే ఈ దాడులు చేశామంటూ సైన్యం పేర్కొంది. గ్రాజా స్ట్రిప్‌లోని ఉగ్రవాద సంస్థలు ఇజ్రాయెల్ ప్రాంతాలు, సైన్యానికి వ్యతిరేంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, అందుకే దాడి చేస్తున్నట్లు పేర్కొంది. కాగా, దాడి రాత్రిపూట దాడి జరిగిందని, 40 మంది చనిపోగా 60 మంది గాయపడ్డారని, క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించామని సివిల్ డిఫెన్స్ ప్రతినిధి మహమూద్ బసల్ తెలిపారు. స్థానిక శిబిరాల్లో ఆశ్రయం పొందుతున్న ప్రజలకు దాడులకు ఎలాంటి హెచ్చరికలు జారీ చేయలేదని, దీంతో చాలా మంది సామాన్యులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. 15 మంది ఆచూకీలేకుండా పోయారని తెలిపారు. వారికోసం గాలిస్తున్నామని వెల్లడించారు.



# కోలుకుంటున్న విజయవాడ

వరదలతో అతలాకుతలమైన విజయవాడ ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. వారం రోజులుగా అటు వరదలు, ఇటు భారీ వర్షాలతో ఉక్కిరిబిక్కిరైన నగరవాసులు బయటకు వస్తున్నారు. నిన్న వర్షం కురవకపోవడంతో సహాయక చర్యలూ వేగంగా సాగాయి. వ్యాధులపై ఇంటింటి సర్వే నిర్వహించారు. మరోవైపు ధ్వంసమైన ప్రకాశం బ్యారేజీ గేట్ల స్థానంలో కొత్తవాటిని బిగించింది. ఇందుకోసం కన్నయ్య నాయుడిని రంగంలోకి దించింది.

**ఏపీలో రూ.6,882 కోట్ల నష్టం!**

ప్రాథమిక అంచనా ప్రకారం వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రంలో రూ.6,882కోట్ల నష్టం వాటిల్లినట్లు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక ఇచ్చింది. నష్టాలపై పూర్తిస్థాయి నివేదిక కోసం ఎన్యుమరేషన్ ప్రక్రియను కొనసాగిస్తోంది. వర్షాలు, వరదల వల్ల ఇప్పటివరకు మొత్తం 46 మంది ప్రజలు, 540 పశువులు మృతిచెందినట్లు గుర్తించింది. 4.90 లక్షల ఎకరాల్లో పంట నష్టం, 5,921kms మేర రోడ్లు ధ్వంసమైనట్లు పేర్కొంది.

### రైతులకు వచ్చే నెల నుంచి

# ఆధార్ తరహా ఐడీ కార్డులు

రైతులకు ఆధార్ తరహాలో ప్రత్యేక ఐడీ కార్డులు జారీ చేయాలని కేంద్రం నిర్ణయించింది. డిజిటలైజ్ చేసే లక్ష్యంతో అక్టోబర్ నుంచి వీటిని జారీ చేయనుంది. దీనిని పైలట్ ప్రాజెక్టుగా ఇప్పటికే యూపీ, మహారాష్ట్రలో అమలు చేసింది. మరో 19 రాష్ట్రాలు కూడా ఇందుకు అంగీకరించాయని కేంద్రం వెల్లడించింది. ప్రభుత్వ స్కీమ్‌లు, కనీస మద్దతు ధరకు పంటల అమ్మకం, కిసాన్ క్రెడిట్ కార్డు వాడకంలో ఇది ఉపయోగపడుతుందని పేర్కొంది.